www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 6 సెప్టెంబరు 2024

ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు గీతాంజలి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో గురువారం 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక జరిగిందని ఆయా కళాశాలల ప్రధాన ఆచార్యులు ఎం.ఉదయ్ కిరణ్, ఆర్.సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు జిల్లా ఎన్‌సిసి సబ్ మేజర్ సుబేదార్ సింగ్, హవల్దార్ పాంగ్ లాల్‌తో పాటు అసోసియేట్ ఆఫీసర్ ఎం.గౌతమ్ కుమార్ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కళాశాలకు చెందిన 95 మంది విద్యార్థులు ఎంపిక కార్యక్రమానికి హాజరయ్యారు. వీరికి రాత పరీక్ష, పరుగు పందెం నిర్వహించారు. వారి ఎత్తు, బరువులను పరిగణలోనికి తీసుకున్నారు. ఈమేరకు 36 మంది ఎన్‌సిసి క్యాడెట్లుగా ఎంపికకు అర్హత సాధించారని వారు తెలిపారు. వారం రోజుల్లో జరిగే ఎన్‌సిసి శిక్షణా తరగతులకు వారు హాజరు కావాల్సి ఉంటుందని వివరించారు. కళాశాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది ఎంపిక బృందానికి సహకరించారు.

ఉద్యమాల ముద్దుబిడ్డ

ఆర్ఎస్ ఇక లేరు

భీమవరంలోని స్వగృహంలో కన్నుమూత

భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించిన పలువురు ప్రముఖులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు

భీమవరం నుంచి పాలకొల్లు మీదుగా స్వగ్రామం చించినాడ వరకూ కొనసాగిన అంతిమయాత్ర

నేడు చించినాడలో అంత్యక్రియలు, సిపిఎం అగ్రనేతల రాక

నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

నివాళులర్పిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి - భీమవరం, భీమవరం రూరల్

ఉద్యమాల ముద్దుబిడ్డ.. పీడిత ప్రజల పక్షపాతి.. సిపిఎం సీనియర్ నేత.. మాజీ ఎంఎల్‌ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) (97) గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. కొన్ని రోజుల నుంచి అనారోగ్యానికి గురైన ఆర్ఎస్ భీమవరం ఎఎస్‌ఆర్ నగర్‌లోని ఇంట్లో కన్నుమూశారు. ఆర్ఎస్ కుమార్తెలు పొత్తూరి సుశీల, వేగేశ్న భరతమాత, అల్లుళ్లు వెంకట నరసింహారాజు, రామకృష్ణంరాజు, కృష్ణంరాజు కన్నీరుమున్నీరయ్యారు. ఆర్ఎస్ భౌతికకాయానికి కుటుంబ సభ్యులు, ఆర్ఎస్‌కు సేవలందించిన విజయ, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, సిపిఎం నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ రాజకీయ పక్షాల నేతలు, కార్యకర్తల సందర్శన నిమిత్తం ఆర్ఎస్ భౌతికకాయాన్ని సాయంత్రం ఆరు గంటల వరకూ అక్కడే ఉంచారు. ఆర్ఎస్ కుటుంబ సభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బి.బలరాం సిపిఎం జెండాను ఆర్ఎస్ భౌతికకాయంపై ఉంచి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.ఎ.గఫూర్, వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ సంతాపం ప్రకటించి ఆర్ఎస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం జిల్లా నాయకులు జెఎన్‌వి.గోపాలన్, కె.రాజారామ్మోహన్‌రాయ్, బి.వాసుదేవరావు, జుత్తిగ నరసింహమూర్తి, చింతకాయల బాబూరావు, డి.కళ్యాణి, కర్రి నాగేశ్వరరావు, ప్రజా సంఘాల నేతలు జక్కంశెట్టి సత్యనారాయణ, మామిడిశెట్టి రామాంజనేయులు, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు, కలిదిండి సత్యనారాయణ ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, పట్టణ ప్రముఖులు, వైద్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, సిపిఐ, టిడిపి, వైసిపి, జనసేన పార్టీల నేతలు ఆర్ఎస్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతియ వ్యక్తం చేశారు.



సహకార ఉద్యోగుల ఆందోళనుద్దేశించి మాట్లాడుతున్న ఆర్ఎస్ (ఫైల్‌ఫొటో)

సిపిఎం తెలంగాణా, ఎపి రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, వి.శ్రీనివాసరావుతో ఆర్ఎస్ (ఫైల్‌ఫొటో)

నివాళులర్పిస్తున్న మంతెన సీతారాం, బలరాం, రవి, గోపాలన్, నేతలు

ప్రముఖుల నివాళులు

అంతిమయాత్రలో నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నేతలు

ఆర్ఎస్ భౌతికకాయాన్ని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, అడ్వకేట్లు రవీంద్ర, పి.శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ సూర్యనారాయణరాజు, టిడిపి సీనియర్ నాయకులు, బొంబాయి స్వీట్స్ పొత్తూరి బాపిరాజు, రిటైర్డ్ జడ్జి మైలా రామ్మూర్తివర్మ, ప్రముఖ వైద్యులు శివశంకర్, వేగేశ్న వర్మ, డాక్టర్ మల్లికార్జునరావు, అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం కార్యదర్శి కలిదిండి గోపాలకృష్ణంరాజు, గాదిరాజు సుబ్బరాజు, స్వచ్ఛంద సేవా సంస్థ నేత ఇందుకూరి ప్రసాదరాజు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దోపిడీ లేని సమాజం కోసం పోరాడిన నేత ఆర్ఎస్
సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

దోపిడీ లేని సమాజం కోసం ఆర్ఎస్ ఎంతో పోరాడారని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం భీమారావు మాట్లాడుతూ శ్రమజీవుల అభ్యున్నతికి, అసమానతలు, దోపిడీ లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా కమ్యూనిస్టు ఆశయసాధనకు ఆర్ఎస్ తన జీవితాన్ని ధారబోశారన్నారు. ఉద్యమాలే ఊపిరిగా పోరాడటమే ఆయన జీవన గమనం సాగిందన్నారు. ఆయన వ్యక్తిత్వం, నిరాడంబరత అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆర్ఎస్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు, రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సిపిఐ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

చించినాడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత ఆర్ఎస్‌దే
సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి

చించినాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన వ్యక్తి ఆర్ఎస్ అని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఆర్ఎస్ మృతి అత్యంత బాధాకరమన్నారు. ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. ముఖ్యంగా గిరిజనోద్యమంలో ఎంతో పాటుపడి గిరిజనుల హక్కులు, సమస్యల పరిష్కారానికి ఆర్ఎస్ చేసిన కృషి ఎనలేనిదని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధిగా ఎలా పని చేయాలో చేసి చూపిన నేత ఆర్ఎస్ అన్నారు. ముఖ్యంగా చించినాడ గ్రామ సర్పంచిగా పని చేసిన సమయంలో గ్రామాభివృద్ధికి పాటుపడటంతోపాటు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమించారన్నారు.

ఆర్ఎస్ మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సిపిఎం సీనియర్ నేత రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) మృతిపట్ల సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సిపిఎం నిర్మాతల్లో ఆర్ఎస్ ఒకరని పేర్కొన్నారు. ఆర్ఎస్ ఎత్తిన ఎర్రజెండాను, బిగించిన పిడికిలిని తన తుదిశ్వాస విడిచే వరకు వదలని గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. చించినాడ సర్పంచిగా, నరసాపురం ఎంఎల్‌ఎగా, సిపిఎం శాసనసభా పక్షనేతగా ప్రజల కోసం నిర్విరామంగా పని చేశారని పేర్కొన్నారు. నర్సాపురం, పాలకొల్లు, చించినాడ తదితర ప్రాంతాల్లో జమీందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడి భూపోరాటాలు నిర్వహించారని తెలిపారు. .

సిపిఎం అగ్రనేతలు, ప్రముఖులు సంతాపం

ఆర్ఎస్ మృతి పట్ల సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పూర్వ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ పి.మధు, రాష్ట్ర సెక్రటేరియేట్ సభ్యులు ఎం.ఎ.గఫూర్, వై.వెంకటేశ్వరరావు, మంతెన సీతారాం, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తీవ్ర సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వ్యవసాయ కార్మిక సంఘం సంతాపం

సిపిఎం సీనియర్ నేత, పీడిత ప్రజల ఆశాజ్యోతి ఆర్ఎస్ మృతి పట్ల అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎ.విజయరాఘవన్, బి.వెంకట్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జక్కంశెట్టి సత్యనారాయణ సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

ఘనంగా ఆర్ఎస్ అంతిమయాత్ర..

భీమవరం పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ఎస్ అంతిమయాత్ర సాగింది. ఎఎస్‌ఆర్ నగర్‌లోని ఇంటి నుంచి ఆర్ఎస్ భౌతికకాయాన్ని ప్రత్యేక వాహనంపై ఉంచి యాత్ర నిర్వహించారు. ఆర్ఎస్ కుటుంబ సభ్యులతోపాటు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు, సిపిఎం, సిఐటియు, ఉద్యోగ ఉపాధ్యాయ, విద్యార్థి, మహిళా, ప్రజా సంఘాల నేతలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, కార్మికులు యాత్రలో పాల్గొన్నారు. అడుగడుగునా ఆర్ఎస్ అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నినాదాలు చేశారు. ఎఎస్‌ఆర్ నగర్ నుంచి జువ్వలపాలెం రోడ్డు, అడ్డ వంతెన, నటరాజ్ థియేటర్ రోడ్డు, బొంబాయి స్వీట్స్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, ప్రకాశంచౌక్, పోలీస్ బొమ్మ సెంటర్, అండర్ గ్రౌండ్ నుంచి మెంటేవారితోట సిపిఎం జిల్లా కార్యాలయం వరకు అంతిమయాత్ర సాగింది. అక్కడ ఆర్ఎస్ భౌతికకాయాన్ని కొద్దిసేపుయ నేతల సందర్శన నిమిత్తం ఉంచారు. అనంతరం ర్యాలీగా పాలకొల్లు సిపిఎం కార్యాలయానికి యాత్ర చేరుకుంది. అక్కడ కొద్దిసేపు ఉంచిన అనంతరం ఆర్ఎస్ స్వగ్రామమైన చించినాడ వరకూ గురువారం రాత్రి యాత్ర నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు అక్కడ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

వరద బాధితులకు ఆపన్న హస్తం

నిత్యావసరాలు, ఆహారపొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి - చింతలపూడి

విజయవాడలో వరద బాధితులకు చింతలపూడి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు పళ్లు, పాలు, ఫుడ్ పంపిణీ చేయటం అభినందనీయమని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగ రోషన్ కుమార్ అన్నారు. విజయవాడ వరద బాధితులకు హెల్పింగ్ హ్యాండ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో సహాయం అందజేశారు. టిడిపి నాయకులు ఉపేంద్ర, రాజారెడ్డి, హరి, రవి, రమేష్, సురేష్, సతీష్ పాల్గొన్నారు.

ఉంగుటూరు : రైతు సంఘం, కౌలు రైతుసంఘం ఆధ్వర్యాన..

ఏలూరు సిటీ : జనసేన ఆధ్వర్యాన వరద బాధితులు 10 వేల మందికి ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్, బ్రెడ్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. విజయవాడ వరద బాధితులకు సహాయార్థ జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్, బ్రెడ్లు, ఫ్రూట్స్ అందించేందుకు నడుం బిగించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ మానవతా దృక్పథంతో వరద ముంపు ప్రాంత బాధితులకి ఆహారాన్ని అందించేందుకు బయలు దేరిన జనసైనికులను, ఇతర నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలను అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, వివిధ హోదాల్లో ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

రైతు సంఘం, కౌలు రైతుసంఘం ఆధ్వర్యాన ఆహారం పంపిణీ

ఉంగుటూరు : విజయవాడ వరద బాధితుల కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కైకరం తూర్పువీధిలో రైతులు, కౌలు రైతుల కుటుంబాల నుంచి విరాళాలు సేకరించి, పులిహోర ప్యాకెట్లు తయారు చేసి గురువారం విజయవాడ తీసుకువెళ్లారు. తూర్పు వీధి రామాలయం వద్ద నుంచి సుమారు 2 వేల మందికి సరిపడా పులిహోర ప్యాకెట్లను వాహనాల ద్వారా విజయవాడకు తరలించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు మాట్లాడారు. చిత్తా వెంకటేశ్వరరావు, అల్లు గోవిందు, కోటేడి శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, చిత్తా విజయ, కె.అమ్మాజీ, పి.రత్నం, కె.నాగరాజు, కె.గోవింద్ పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకోవడం మన బాధ్యత
కొర్ని అమ్మాజీ, వ్యవసాయ కూలి, కైకరం

ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆహారం అందని సమయంలో పులిహోర తయారు చేసి పంపడం మానవ సేవ. మేమంతా దినసరి కూలీలం. ఐనప్పటికీ తోచిన కాడికి విరాళాలు ఇచ్చి అందరం సమిష్టిగా పొద్దుటి నుంచి వంటలు చేశాం. ఇలాంటి కష్టకాలంలో ప్రతిఒక్కరూ ముందుకు రావాలి.

భీమడోలు : వరద బాధితులను ఆదుకునేందుకు భీమడోలుకు చెందిన జనసేన కార్యకర్తలు ముందుకు రావటం అభినందనీయమని ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఆ పార్టీ భీమడోలు మండల శాఖ అధ్యక్షులు పత్తి మదన్ ఆధ్వర్యంలో జనసైనికులు అజిత్‌సింగ్ పరిధిలోని వరద బాధితులను ఆ దుకొనేందుకు పెద్దఎత్తున పండ్లు, బిస్కెట్లు, వాటర్ బాటిల్‌లను సమ కూర్చారు. గురువారం బయలుదేరిన వ్యానుకు ఎంఎల్‌ఎ జెండా ఊపి ప్రారంభించారు. జన సైనికుల సేవా దృక్పథాన్ని అభినందించారు.

కామవరపుకోట : కామవరపుకోట వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో విజయవాడలో వరద బాధితుల సహాయార్థం 1500 వాటర్ బాటిల్స్, 1500 బిస్కెట్ ప్యాకెట్స్, 1500 క్యాండిల్ ప్యాకెట్స్, 1500 అగ్గిపెట్టెల బండిల్స్ తీసుకుని వ్యాన్‌లో బయలుదేరి వెళ్లారు. ఆర్యవైశ్య సంఘం వితరణ పట్ల మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ హర్షం వ్యక్తం చేస్తూ సంఘ సభ్యులను అభినందించారు. కాకి సూరిబాబు, వాసా సుబ్రహ్మణ్యం, కాకి బుజ్జి, కొండూరి శ్రీధర్ పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: విజయవాడ వరద ముంపు బాధితులకు ఆగిరిపల్లి తహశీల్దార్ పిఎన్‌వి.ప్రసాద్ నేతృత్వంలో రెవెన్యూ, అంగన్‌వాడీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమన్వయంతో 10 వేల ఆహార ప్యాకెట్లను, అదేవిధంగా ఎంపిడిఒ, తహశీల్దార్‌ల సహాయంతో వెయ్యి వాటర్ బాటిల్స్‌ను, వెయ్యి బిస్కట్స్ ప్యాకెట్స్‌ను విజయవాడ తరలించారు.

దెందులూరు: విజయవాడ పరిధిలోని వరదల వల్ల నష్టపోయిన బాధితులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిలతో కలిసి నియోజకవర్గం కన్వీనర్ ఆలపాటి నరసింహ మూర్తి పరామర్శించి, ఆహార పొట్లాలను అందజేశారు. బాధితులకు అండగా నిలబడతామని అన్నారు.

ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ పర్యవేక్షణలో విజయవాడ వరద బాధితులకు సీతంపేట సహకార సంఘం బ్యాంకు పరిధిలోని టిడిపి నేతలు వరద బాధితులకు ఆహార పొట్లాలను తయారు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 2,200 మందికి బిర్యాని తయారీ చేయించి వాహనంలో పంపించారు.

ద్వారకా తిరుమల: వరద బాధితులు సహాయార్థం గోపాలపురం నియోజకవర్గ ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు పిలుపుమేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి తిమ్మాపురం గ్రామ టిడిపి రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు. ఐఎస్ రాఘవాపురం, ఐఎస్ జగన్నాధపురం గ్రామాల టిడిపి కుటుంబ సభ్యులు రూ.50 వేల విరాళాన్ని టిడిపి మండల అధ్యక్షులు లంక సత్యనారాయణకి అందజేశారు.

కుక్కునూరు : ఎగువన కురుస్తున్న బారీ వర్షాలకు భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరికి కుకునూరు మండలం గొమ్ముగుడెం పంచాయతీలో లచ్చిగుడెం గ్రామం ముంపునకు గురైంది. వాళ్లకి పునరావాస కేంద్రంలో పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్, ములిశెట్టి నాగేశ్వరరావు, అధికారులు పాల్గొని నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

కామవరపుకోట: జనసేన ఆధ్వర్యాన ఇంటింటికీ వెళ్లి ఆహారపదార్థాలు, దుప్పట్లు పంచిపెట్టారు. జనసేన టౌన్ అధ్యక్షుడు బొబ్బిలి వీరబాబు, మున్నంగి శ్రీను, శిరిగినేటి వెంకన్నబాబు పాల్గొన్నారు.

తగ్గని గోదావరి వరద ఉధృతి

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్, కుక్కునూరు, పోలవరం

గోదావరి వరద ఉధృతి గురువారమూ కొనసాగింది. ఇప్పటికే కోయిదా, కట్కూరు పంచాయతీల్లోని సుమారు 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు రేపాకగొమ్ము, రుద్రంకోట, వేలేరుపాడు మధ్యగల రహదారిపైకి గోదావరి వరద నీరు చేరుకుంది. కుక్కునూరు మండలంలోని గొమ్ముగూడెం ముంపుబారిన పడింది. పోలవరం ప్రాజెక్టు నుండి 9 లక్షల 41 వేల క్యూసెక్కుల అదనపు జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు.

ముంపులో మద్దిగట్ల-రుద్రంకోట రోడ్డు

పశ్చిమగోదావరి జిల్లాలో వశిష్ట గోదావరి వరద ఉరకలేస్తోంది. గురువారం సాయంత్రం నాటికి కోడేరు వద్ద వరద ఉధృతి మరింత పెరిగింది. ఆచంట మండలం కోడేరు వద్ద 24 గంటల్లో మూడు అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. వరద ఉధృతి రీత్యా నరసాపురం-సఖినేటిపల్లి మధ్య పంటు రాకపోకలను అధికారులు గురువారం నిలిపివేశారు.

వరద ముంపులో కొల్లేరు

ఏలూరు-కైకలూరు మార్గంలో రాకపోకలు నిలిపివేత

ప్రజాశక్తి - మండవల్లి, దెందులూరు

కొల్లేరుకు వరద ఉధృతి గురువారమూ కొన సాగింది. దీనికితోడు బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. కొల్లేరు పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలు నీట మునిగాయి.

నందిగాంలంకలో కొల్లేరు వరద

పెద్దఎడ్లగాడి-పెనుమాకలంక రహదారి పూర్తిస్థాయిలో జలమయం కావడంతో రాకపోకలను నిలిపివేశారు. నందిగామలంక గ్రామంలోకి వరద నీరు మరింత ముందుకొచ్చింది. బుధవారం 3.1 మీటర్లుగా ఉన్న ఉన్న కొల్లేరు నీటిమట్టం గురువారం ఉదయానికి 3.2 మీటర్లకు పెరిగింది. ఏలూరు-కైకలూరు రోడ్డుపైకి వరద నీరు చేరడంతో ఆ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు.

విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి

ఉపాధ్యాయ రంగం వత్తికాదు...బాధ్యత

విద్యారంగంలో జిల్లా రోల్‌మోడల్‌గా నిలవాలి

జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

విద్యార్థులకు అక్షర జ్ఞానం అందించడంతోపాటు వారిని సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దే గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. గురువారం స్థానిక జెడ్‌పి సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమం ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్, జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, డిఇఒ ఎస్.అబ్రహం తదితరులు పాల్గొన్నారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగం వృత్తిగా భావించకుండా సామాజిక బాధ్యతగా గుర్తెరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాను విద్యార్థిదశలో చోటు చేసుకున్న పలు సంఘటనలను వివరించారు. గురువులు అందించిన జ్ఞానంతోపాటు, బాధ్యతలు ఎప్పటికీ మరువలేనివన్నారు. జిల్లాను విద్యారంగంలో రోల్ మోడల్‌గా సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగం వల్ల వచ్చే మంచీ చెడులు ఉపాధ్యాయులు వివరించాలన్నారు. దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ విద్యార్థుల అత్యున్నత భవిష్యత్తుకు ప్రతి ఉపాధ్యాయుడూ కృషి చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ కెఎస్ఎస్.సుబ్బారావు, తదితరులు మాట్లాడారు. అతిథుల చేతుల మీదుగా 31 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు.

ఆర్‌బికె రైతుసేవాకేంద్రంగా మార్పు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - కామవరపుకోట

ఈనెల మూడోవ తేదీన 'మారని ఆర్‌బికె పేరు' అనే శీర్షికతో ప్రచురితమైన ప్రజాశక్తి కథనంపై అధికారులు స్పందించారు. మండలంలోని వీరిశెట్టిగూడెం గ్రామంలోని రైతు సేవాకేంద్రం వద్ద రైతు భరోసా కేంద్రంగా ఉన్న పేరును తొలగించి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రైతుసేవా కేంద్రంగా మార్చారు. ప్రజాశక్తి కథనంపై స్పందించి చర్య తీసుకోవడం పట్ల పలువురు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ట్రీ గార్డులు అందజేత

భీమడోలు : బహుళ ప్రయోజనాలను ఆశించి మొక్కలను నాటడమే కాదు, వాటి పరిరక్షణ సైతం చేపట్టినప్పుడు చేసిన కార్యక్రమానికి సార్థకత ఏర్పడుతుందని ఉంగుటూరు మాజీ ఎంఎల్‌ఎ గన్ని వీరాంజనేయులు అన్నారు. భీమడోలు హైస్కూల్ రోడ్డుతో పాటు, సాయిబాబా గుడి ప్రాంగణంలో ఈడే గిరిబాబు అనే దాత మొక్కలు, పూల మొక్కలు పెంచడంతోపాటు వాటి రక్షణకు అవసరమైన ట్రీ గార్డులను రూ.30 వేల వ్యయంతో సమకూర్చారు. గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గన్ని వీరాంజనేయులు కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు కరణం పెద్దిరాజు, సిరిబత్తిన కొండబాబు, యుగంధర్, బాబి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బారికేడ్లను సిద్ధం చేయాలి : ఎంఎల్‌ఎ

దెందులూరు: సూర్యాస్తమయం నుంచి సూర్యోదయం వరకు ప్రజలను రోడ్లపై అనుమతించకుండా బారికేడ్లను సిద్ధం చేయాలని, ఏఒక్కరూ గల్లంతు అవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు రూరల్ మండలం కొల్లేటి లంక గ్రామాల్లో స్థానిక కూటమి నాయకులు అధికారులతో కలిసి పర్యటించి వరద పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ వరదల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదన్నారు. కొల్లేరులో వర్షపాతం ఎక్కువగా లేకపోయినా, ఇన్పుట్ డ్రెయిన్ల నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో కొల్లేరుకి వరద ముంపు వచ్చే అవకాశం ఉందన్నారు. కావున ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

కొయ్యలగూడెం : మండలంలో ఐసిడిఎస్ కొయ్యలగూడెం ప్రాజెక్టు పరిధిలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. అంకాలగూడెం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నయోమిరాని ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ నిర్వహించారు. ఇసిసిఇ ప్రాముఖ్యతను తెలియజేశారు.

ముసునూరు: తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోపవరం గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

దెందులూరు: పౌష్టికాహారం, చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను సద్వినియోగం చేసుకోవాలని పెదపాడు అంగన్‌వాడి ప్రాజెక్టు సిడిపిఒ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని పోతునూరు, కొవ్వలి గ్రామాలలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.

పిఎఫ్ ఫైనల్ బ్యాలెన్స్ షీట్ల అందజేత

ఏలూరు : జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు సంబంధించిన పిఎఫ్ ఫైనల్ బ్యాలెన్స్ షీట్స్‌ను కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య(చంటి) చేతుల మీదుగా గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో అందజేశారు. 7412 మందికి గత నాలుగు సంవత్సరాలకు సంబంధించిన పిఎఫ్ ఫైనల్ బ్యాలెన్స్ షీట్లను సంబంధిత డిడిఒలకు అందజేశారు. ఎస్‌పి కె.ప్రతాప్ శివకుమార్, జెసి పి.ధాత్రిరెడ్డి, జెడ్‌పి సిఇఒ కెఎస్ఎస్.సుబ్బారావు, జెడ్‌పి డిప్యూటీ సిఇఒ నిర్మలాజ్యోతి పాల్గొన్నారు.

సిపిఎం నుంచి నిమ్మగడ్డ నరసింహ బహిష్కరణ

ఏలూరు అర్బన్ : పార్టీలో ఉంటూ, పార్టీని విచ్ఛిన్నం చేసే చర్యలకు పాల్పడిన నూజివీడు మండలానికి చెందిన నిమ్మగడ్డ నరసింహను సిపిఎం నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇక నుంచి వారి చర్యలకు పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు.

వరద బాధితులకు సహాయం చేయండి

చింతలపూడి: విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాలకు సహాయం చేయటానికి ముందుకు రావాలని చింతలపూడి సిఐటియు యూనియన్ అంగన్‌వాడీ టీచర్స్ కోరారు. విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి సహాయం చేయాలని విజయవాడ వరద బాధితుల సహాయార్థం ప్రజల వద్ద నుంచి విరాళాలు సేకరించారు.

వ్యక్తిపై దాడి : ఆరుగురిపై కేసు నమోదు

టి.నరసాపురం : వ్యక్తిపై దాడి చేసి చంపుతామని బెదిరించిన ఆరుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ వి.జయకుమార్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన టి.నరసాపురం పరిధిలోని మెట్టగూడెంకు చెందిన నంద్యాల రమేష్ ఈనెల 3న రోడ్డుపై వెళుతుండగా అదే గ్రామానికి చెందిన గుజరాతి దుర్గతో బెజవాడ గోపి, మరికొందరు కుక్క విషయంలో గొడవ పడుతుండగా గుజరాతి దుర్గ స్పృహతప్పి పడిపోయిందని, అది చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బెజవాడ గోపి, మరో ఐదు మంది చంపుతామని బెదిరించారన్నారు. ఈ క్రమంలో ఈనెల 4న బాధితురాలు దుర్గతో కలిసి పోలీసుస్టేషన్‌కు వెళుతుండగా గోపి మరో ఐదు మంది కలసి దాడి చేసి కొట్టారని, ద్విచక్ర వాహనం తాళాలు లాక్కుని బెదిరించారని నంద్యాల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దాబా హోటల్‌లో నిల్వ ఆహారంపై తనిఖీ

జీలుగుమిల్లి : మండలంలోని దర్భగూడెం సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న న్యూ పంజాబీ దాబా హోటల్‌లో భోజన ప్రియులకు నిల్వ ఆహారం అందిస్తున్నారని ఫిర్యాదు మేరకు గురువారం రెవెన్యూ అధికారి పాషా అధ్వర్యంలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా హోటల్‌లోని ఫ్రిజ్‌ను పరిశీలించగా అందులో నిల్వ ఉన్న చికెన్, గుడ్లు, పన్నీర్‌ను గుర్తించినట్లు తెలిపారు. వాటిపై హోటల్ సిబ్బందిని ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్తున్నారని ఆయన అన్నారు. అనంతరం వాటి వివరాలు రికార్డ్ లో నమోదు చేసుకొని పూర్తి నివేదికను తహశీల్దార్ కార్యాలయానికి అందించనున్నట్లు విఆర్‌ఒ పాషా తెలిపారు.

వర్షపు నీటిలో శ్మశానం

కలిదిండి : తెల్లవారుజామున కురిసిన వర్షంతో ప్రధాన రహదారిపై పలుచోట్ల వర్షపు నీరు నిలిచి పోయింది. వాహనదారులు, పాదాచారులు పలు ఇక్కట్లకు గురయ్యారు. బస్టాండ్ వెనుకనున్న ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. గుర్వాయిపాలెం శ్మశాన వాటికలోకి వర్షపు నీరు చేరి నానుతోంది. అత్యవసర చర్యల్లో భాగంగా సర్పంచి ఎం.మారుతీ ప్రసన్న వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ దినతేజ్, కార్యదర్శి రాఘవేంద్ర రావు పర్యవేక్షణలో నిల్వ ఉన్న నీటిని తొలగించే చర్యలు చేపట్టారు.

76 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు

నూజివీడు టౌన్: నూజివీడు ట్రిపుల్ ఐటి ఆవరణంలో గల హాస్పటల్‌లో 76 మంది విద్యార్థులు ఓపి విభాగంలో వైద్యం చేయించుకున్నారని ట్రిపుల్ ఐటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణరావు తెలిపారు. 76 మందిలో ఇద్దరు మాత్రమే వాంతులతో వైద్యం చేయించుకున్నారు. మిగిలిన 74 మంది సాధారణ జ్వరం, జలుబు, కాలు నొప్పులతో వైద్యం చేయించుకున్నారని ఆయన తెలియజేశారు.

చవితి ఉత్సవాలను నిబంధనల మేర నిర్వహించాలి

జీలుగుమిల్లి : వినాయక ఉత్సవాలను నిబంధనల మేరకు నిర్వహించాలని జీలుగుమిల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఆదేశించారు. గురువారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో మండల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలలో పాటించవలసిన నియమాలను, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు.

ముంపు నివారణా చర్యలు

ముదినేపల్లి: మండలంలోని పెదగొన్నూరు పంచాయతీ శివారు విశ్వనాద్రిపాలెంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముంపు నివారణా చర్యలు గురువారం చేపట్టారు. భారీ వర్షాలు కారణంగా విశ్వనాథపాలెం ముంపు బారిన పడింది. నివాసాల వద్దకు భారీగా వర్షపు నీరు చేరడంతో ప్రజల తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షపు నీటిని బయటికి పంపేందుకుగాను రోడ్డుకు తూములు అమర్చి ముంపు నీటిని గ్రామంలో నుంచి బయటకు మళ్లించారు. ఈ పనులను తహశీల్దార్ సుభాని పర్యవేక్షించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఘనంగా గురుపూజోత్సవం

నన్ను ఆశీర్వదించండి మాష్టారూ
దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్

దెందులూరు : బాల్యంలో విద్య నేర్పిన గురువుని దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ ఘనంగా సత్కరించారు. గురుపూజోత్సవం సందర్భంగా గురువారం బాల్యంలో తనకు విద్య నేర్పించిన తెలుగు ఉపాధ్యాయులు మద్దూరి సత్యనారాయణని ఏలూరు సత్రంపాడులోని వారి నివాసంలో కలిసి గురుపూజ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు.

నిడమర్రు: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని డి.గోపవరం గ్రామంలోని హై స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు సోదరులు పత్సమట్ల భీమరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిడమర్రు స్కూల్ విద్యార్థులకు జనసేన నాయకులు మైలవరపు సురేంద్ర సౌజన్యంతో ఏర్పాటు చేసిన జనరల్ నాలెడ్జ్, రాయల్ అట్లాస్ పుస్తకాలను పత్సమట్ల భీమరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన పత్సమట్ల భీమరాజుని ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

భీమడోలు : మాధురి జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ ప్రేమకుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుగురు ఉపాధ్యాయ ప్రముఖులను సత్కరించారు. వారు విద్యార్థులతో మాట్లాడారు. వారి ఉన్నతిని ఆకాంక్షిస్తూ పలు సూచనలను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పి.బాలు పాల్గొన్నారు.

మానవత ఆధ్వర్యాన..

భీమడోలు : స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు శాఖ విద్యాభివృద్ధికి, ప్రతిభ గల పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తుందని సంస్థ జిల్లా సమన్వయకర్త రామిశెట్టి గంగాధరరావు అన్నారు. భీమడోలు మానవత కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించేందుకు శాఖ రూ.15 లక్షల నిధులను సిద్ధం చేశామన్నారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేస్తున్నామన్నారు.

చింతలపూడి : మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని, మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువు కృషి వెలకట్టలేనిదని మండల విద్యాశాఖాధికారి కిరణ్ బాబు, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎం.శామ్యూల్ అన్నారు. చింతలపూడి పట్టణంలో గురుపూజోత్సవం సందర్భంగా ఎస్‌టియు ఆధ్వర్యాన మండల విద్యాశాఖ కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి సుబ్బరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.మురళీకృష్ణ, మండల బాధ్యులు పాల్గొన్నారు.

టి.నరసాపురం : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారిని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ గురువులు దైవంతో సమానమని బండివారిగూడెం సర్పంచి దంపతులు నాళం టిరీషా, కాశి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించే గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక పాఠశాలలో సర్పంచి దంపతులు పాఠశాల హెచ్‌ఎం డి.బాజా, ఉపాధ్యాయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

మండలంలోని మక్కినవారిగూడెం హైస్కూల్లో పాఠశాల పూర్వవిద్యార్థులు 1984-85 సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్‌ఎం ఎల్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విద్యార్థి దశ కీలకమన్నారు. పూర్వ విద్యార్థులు వి.కుమార్ రాజు, కె.విజయ్ రాజు, కె.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ముసునూరు: అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాధికా రాణి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ భారతదేశ రెండవ రాష్ట్రపతిగా పనిచేశారన్నారు. గొప్ప ఉపాధ్యాయుడు, రాజకీయవేత్త, రచయిత, తత్వవేత్త, భారతరత్న కూడా సాధించడం విశేషమన్నారు. ఉపాధ్యాయులు రవీంద్ర పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మండలంలో పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మనహక్కులకై పోరాడు-సాధించు ఉద్యమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్‌బాబు, ఈదర, కొత్త ఈదర, ఈదులగూడెం గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులైన సందిపాము శారదా, మక్కె వేణుగోపాలరావు, తాడి ప్రసాద్, ఉప్పలపాటి రామకృష్ణంరాజులను సన్మానించారు. కొత్త ఈదర సర్పంచి బెక్కం రాజగోపాలరావు, ఈదర గ్రామ ప్రముఖులు దొండపాటి ఏసుపాదం, ఈదులగూడెం గ్రామ ప్రముఖులు చిట్నేని శేషగిరిరావులు పాల్గొన్నారు.

పోలవరం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుటాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ ప్రధానోపాధ్యాయులు కెవి.రాఘవన్ పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆగిరిపల్లి : హెచ్‌ఎంను సత్కరిస్తున్న గ్రామ ప్రముఖులు

నూజివీడు టౌన్: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీఅన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా భోధించారు. పాత్రలను పోషించిన విద్యార్థులకు సీనియర్ సోషల్ ఉపాధ్యాయులు పుల్లారావు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాట్రాయి : మండలంలోని తుమ్మగూడెం ఎంపిపిఎస్ ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం గంపా వెంకట్రావు విద్యార్థులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వరద బాధితులకు సహాయార్థం గ్రామంలో పాఠశాల కమిటీ సభ్యులతో, విద్యార్థులతో కలిసి ఆర్థిక సహాయ నిధిని సేకరించారు.

కుక్కునూరు: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెజిబివి వేలేరు విద్యాలయంలో పిల్లలనే గురువులుగా మార్చి వారిచే తరగతులు నిర్వహించారు. గురుపూజోత్సవం సందర్భంగా గురువులను సత్కరించారు. ఈ సందర్భంగా స్కూలు విద్యాలయం ప్రత్యేక అధికారి సునీత మాట్లాడారు. పాఠశాల అధ్యాపక బృందం కుంజా రమాదేవి, పార్వతి, రాఘవమ్మ, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

KANAKADURGA
FINAN CE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: -1st ఫ్లోర్, జెడ్‌ల్యాబ్స్ ఎదురు, ఆర్ఆర్‌పేట, ఏలూరు.
- ఏలూరురోడ్డు, లక్ష్మిథియేటర్ ఎదురు, జంగారెడ్డి గూడెం.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట,కమల హాస్పిటల్స్ ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, వెంకన్నప్లాజా, కప్పల వెంకన్న సెంటర్, వేల్పూరు రోడ్డు, తణుకు.
-1st ఫ్లోర్, కన్నపురం రోడ్డు, వాసవి కన్యకా పరమేశ్వరి గుడి పక్కన, కొయ్యలగూడెం.
-1st ఫ్లోర్, బస్టాండ్ ఎదురు, దేవరపల్లి
- గ్రౌండ్‌ఫ్లోర్,అక్షరానంద స్కూల్ ఎదురు, ధర్మాజీగూడెం-534462, ఏలూరు జిల్లా.
- 16-225, ఫస్ట్‌ఫ్లోర్, పాతబస్టాండ్ దగ్గర, జివిమాల్ సూపర్ మార్కెట్, మెయిన్‌రోడ్డు, చింతలపూడి. ఫోన్ :9492934845, -DRNO :10-11-5/2 , 1 st Floor, Ganesh Chowk Center , Near Ravindra bharathi school, NIDADHAVOLU
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 2078.72 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, , Opp.Zed Labs, R.R.Peta, Eluru- 534 002. నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
అథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road,
Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager,
p.hemanth kumar-80746-56196

ఆర్ఎస్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్‌ఎ రుద్రరాజు సత్యనారాయణ రాజు(97) మృతికి సిపిఎం ఏలూరు నగర కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సిపిఎం ఉద్యమ నిర్మాతలలో ఆర్ఎస్ ఒకరని కొనియాడారు. తుది శ్వాస వరకు ఆయన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేశారన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పివి నరసింహారావు మాట్లాడుతూ ఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పోరాటాలకు పెద్దదిక్కుగా ఉండేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.రామకృష్ణ, ఏలూరు నాయకులు బి.జగన్నాధ రావు, వివిఎన్.ప్రసాద్, జె.గోపి, ఎస్.సత్యనారాయణ, మీసాల సత్యం, దువ్వి రామారావు, జి.కోటేశ్వరరావు, సింహాచలం, కట్టా సత్యనారాయణ, జి.శారద, నారాయణ రాజు, సీతారాం, సత్యవతి, శేఖర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్ఎస్ మృతి పార్టీకి తీరని లోటు

జంగారెడ్డిగూడెం: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సిపిఎం ముఖ్య నాయకులు ఆర్ఎస్.సత్యనారాయణ రాజు మృతి పార్టీకి తీరని లోటని మండల కార్యదర్శి ఎం.జీవరత్నం అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో 5 నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు. శుక్రవారం చించినాడలో జరగబోయే అంత్యక్రియలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించాలని పిలుపునిచ్చారు.

ఏలూరు : రుద్రరాజు సత్యనారాయణ రాజు ఆర్ ఎస్ మృతికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. గురువారం సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.జీవరత్నం, పి.రామకృష్ణ పత్రికాప్రకటన విడుదల చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, ఆయన మృతికి సంతాపం తెలియజేశారు.

ఏలూరు అర్బన్ : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు, మాజీ ఎంఎల్‌ఎ రుద్రరాజు సత్యనారాయణ రాజు(97) మృతికి సిఐటియు జిల్లా కమిటీ అధ్యక్షులు ఆర్.లింగరాజు, ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్‌లు ఒక ప్రకటనలో జోహార్లు అర్పించారు. ఆర్ఎస్ యావత్ జీవితాన్ని కష్టజీవుల కోసం అర్పించారని కొనియాడారు.

ఏలూరు : కమ్యూనిస్టు యోధుడు, సిపిఎం మాజీ ఎంఎల్‌ఎ, రైతు, కార్మిక ఉద్యమనేత, ఆదర్శమూర్తి రుద్దరాజు సత్యనారాయణ రాజు(97) మృతికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు.

కుక్కునూరు : ఆర్ఎస్ మృతికి సిఐటియు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి యర్నం సాయికిరణ్ ఒక ప్రకటనలో జోహార్లు అర్పించారు. వారి మృతికి జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఏలూరు అర్బన్: ఆర్ఎస్ మృతి ఉద్యమానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

ఏలూరు అర్బన్: ఆర్ఎస్ మృతికి సిపిఎం జిల్లా కేంద్ర శాఖా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు నివాళులర్పించారు. ఆయన మృతి తీరని లోటని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉత్తమ గురువులకు సత్కారం

టి.నరసాపురం: స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో గురువారం జిల్లా, మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారులు టి.రామ్మూర్తి, ఎస్.కళ్యాణిల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన మండలంలోని బొర్రంపాలెం పాఠశాల ఉపాధ్యాయులు జిసిఎన్ వి.కృష్ణారావు, అదేవిధంగా పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన అప్పలరాజుగూడెం ప్రిన్సిపల్ డిఎస్ బి.శంకరరావులను, మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎన్.పుష్పవతి, ఎం.శిఖామణిలను ఘనంగా సత్కరించారు.

ఆగిరిపల్లి: మండల పరిధిలోని ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.పుష్పలత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకరరావు చేతుల మీదుగా జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జెసి పి.ధాత్రిరెడ్డి, ఎస్‌పి ప్రతాప్ శివ కిశోర్, డిఇఒ అబ్రహంలు పాల్గొన్నారు.

దెందులూరు: గంగన్నగూడెం గ్రామంలోని ఎంపియుపి పాఠశాలలో ఉత్తమ విధులు నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తుమ్మిడి మురళీమోహన్‌రావును జిల్లా విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మురళి మోహన్ రావును ఘనంగా సన్మానించారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.241 / 2016

Between:
1. శ్రీ గోకవరపు నాగేశ్వరరావు ...వాది
మరియు
1. శ్రీ మాదాల వెంకటేశ్వరరావు (డైడ్) ...ప్రతివాద్లు టు.
3 & 4 ప్రతివాద్లు:
3. శ్రీ మాదాల ప్రవీణ్, తండ్రి లేటు వెంకటేశ్వరరావు,
4. శ్రీ మాదాల చిట్టిబాబు, తండ్రి లేటు వెంకటేశ్వరరావు, నివాసం డోర్ నెం.2-54, యర్రగుంటవల్లి గ్రామం, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబరు ప్రోనోటు దావాలో 3 & 4 ప్రతివాదులు అయిన మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, మీరు ది. **26-09-2024**వ తేదీ, ఉ.**10-30** ని॥లకు పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని, హాజరు అయి, మీకు అక్షేపణలు ఏమైనా వున్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.సూర్యనారాయణ
కొవ్వూరు అడ్వకేటు
04-09-2024 కొవ్వూరు

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS.No.321/2023

బిట్వీన్
దోనేపూడి రత్న కుమారి ... వాది
మరియు
చోడవరపు ఉమారాణి ... ప్రతివాది
టు,
చోడవరపు ఉమారాణి, W/o. పాండురంగారావు
హిందూ, ప్రాపర్టీస్, వయస్సు 48 సం.లు.
R/o. మోఖాసానరసన్నపాలెం,
నూజివీడు మండలం, ఏలూరు జిల్లా

పై నంబరు దావా లో ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మీపై దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు అందజేయు నిమిత్తం పేపర్ పబ్లికేషన్ కొరకు శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున ది.10-09-2024వ తేదీ ఉదయం 10.30 గం.లకు మీరు గానీ మీ తరపు న్యాయవాది ద్వారా గానీ పైన తెలిపిన కోర్టుకు హాజరుపడి మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల దావా మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
తిరువూరు
ది. 05-09-2024

ఇట్లు
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి
వాకదాని లక్ష్మీ నారాయణ, B.L.
అడ్వకేట్, తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా
సెల్ నెం : 94400 41135

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.907/2023 ఇన్ ఓ.ఎస్. నెం. 321/2023

బిట్వీన్
దోనేపూడి రత్న కుమారి ...... పిటీషనర్/ వాది
And
చోడవరపు ఉమారాణి ... రెస్పాండెంట్ / ప్రతివాది
టు,
చోడవరపు ఉమారాణి, W/o పాండురంగారావు
హిందూ, ప్రాపర్టీస్, వయస్సు 48 సం.లు.
R/o. మోఖాసానరసన్నపాలెం,
నూజివీడు మండలం, ఏలూరు జిల్లా.

సదరు షెడ్యూలు ప్రాపర్టీ ఎటాచ్మెంట్ కొరకు పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు ఎటాచ్మెంట్ ఇచ్చియున్నారు. అందునిమిత్తం మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు అందజేయు నిమిత్తం పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది.10-09-2024వ తేదీకి వాయిదావేసియున్నారు. కావున ది.10-09-2024వ తేదీ ఉదయం 10.30 గం.లకు మీరు గానీ మీ తరపు న్యాయవాది ద్వారా గానీ పైన తెలిపిన కోర్టుకు హాజరుపడి మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడ మైనది.
తిరువూరు
ది.05-09-2024

ఇట్లు
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి
వాకదాని లక్ష్మీ నారాయణ, B.L.
అడ్వకేట్, తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా
సెల్ నెం : 94400 41135

దావా సమను
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), ఏలూరు, ప॥గో॥జిల్లా వారి కోర్టులో
ఎఫ్.డి.పి. నెం. 4/2024 ఇన్ ఒ.యస్. నెం. 275/2016

బిట్వీన్:
దిరిశాల సుబ్బారావు -పిటీషనర్/ వాది
మరియు
దిరిశాల అప్పారావు మరియు ఇద్దరు (2) -రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది:
గాదిరాజు విజయ నరసింహారావు, తండ్రి: సూరిబాబు, డోరు నెం. రాజుల కాలనీ, శనివారపుపేట, ఏలూరు మండలం, ఏలూరు, ప॥గో॥జిల్లా.

పై నెంబరు గల దావాలో 2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పై నెంబరు దావాను ది. 25-09-2024 కు వాయిదా వేసినారు. కాబట్టి 2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది పై నెంబరు దావాలో **25-09-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో 2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది పరోక్షమందు పై నెంబరు గల దావాను శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు అని తెలపడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

శ్రీ శేశెట్టి అప్పారావు
ఏలూరు అడ్వకేటు, ఏలూరు
ది.06-09-2024 సెల్: 8341885888

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం వారి కోర్టులో
E.P. 38/2022 in O.S. 298/2015

Between:
సత్తి లక్ష్మీదేవి ...DHR
AND
ఆకుమర్తి పాప, వగైరా ...JDRs

ప్రకటన

పై నెంబరు E.P. గ్రంథములో JDRs అయిన 1. ఆకుమర్తి పాప, W/o. మండులు, హిందు, స్త్రీ, వయస్సు 39 సం॥లు, డో.నెం. 14-17-37/1, వార్డు నెం. 24, యాగర్లపల్లి, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా. 2. ఆకుమర్తి మండులు, S/o. కొర్లపాటి, హిందు, పురుషుడు, వయస్సు 41 సం॥లు, డో.నెం. 14-17-37/1, వార్డు నెం.24, యాగర్లపల్లి, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా అను మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక తప్పించుకుని తిరుగుతూ కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారు Substitute Service ద్వారా మీకు Sale నోటీసులు జారీ చేయవలసినదిగా ఆర్డరు యిచ్చియున్నారు. సదరు పై నెంబరు E.P. గ్రంథము **ది. 17-9-2024వ తేదీన వాయిదా అయివున్నది.** సదరు తేదీన మీరు కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆస్తిని ఎందుకు వేలము వేయకూడదు అన్న విషయముపై మీ అక్షేపణలను తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానము చేయబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

తాడూరి లీలామాధవ్
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
04-9-24 సెల్:9440852182

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 17/2023 in O.S. No. 79/2016

Between:
DHR: Vissa Venkatesh, S/o. Narasimha Rao, Narsapur
Vs
JDR: Guttula Nagamani, W/o. Yedukondala Visweswara Rao, Mogaltur

పై నెంబరు E.P. గ్రంథములో DHR కు రావలసిన డిక్రీ బాకీ నిమిత్తము JDR తాలూకు E.P. షెడ్యూలు ఆస్తిని వేలం వేయు నిమిత్తము ది. 23-9-2024 సం॥ **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట పై సమయం లగాయతు పై కోర్టు వారి ఎదుట JDR తాలూకు షెడ్యూలు ఆస్తి వేలం వేయబడును. గాన, వేలం పాటలో పాల్గొనువారు పాల్గొని పాట పాడుకోవలసినదిగా యావన్మందికి తెలియజేయడమైనది.

Schedule: West Godavari District, Mogaltur Mandalam, Mogaltur Village, Mogaltur Grama Panchayat area Zeroyiti Dry in R.S. No. 789/16 in an extent of Ac. 0.16 1/2 cents situated towards the south of Ac. 0.33 cents which is in the possession of the execution out of full extent of Ac. 0.66 cents within the following boundaries.

EAST: Panchayat cement Road. **SOUTH:** Land of Puchakayala Raju and others in this R.S. No. **WEST:** Land of Tayi Srirama Murthy Nayudu and his sons, **NORTH:** Land of Chippala Satyanarayanamma, which was sold by me on today within this R.S. No. యావత్తు యాజమాన్య హక్కులతో సహా.

Amin Value: Rs. 13,20,000/-
DHR Value: Rs. 10,00,000/-

N.JNANANAND
నరసాపురం Advocate, Narsapur
05-9-2024

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు వారి కోర్టులో
I.A. No. 328/2024 in O.S. No. 60/2024

బిట్వీన్:
కొండపావులూరి వెంకట శేషచలపతిరావు -పిటీషనర్/ వాది
మరియు
శ్రీమతి కోరుకొండ జానకమ్మ, వగైరా -రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్స్ అయిన 1. కోరుకొండ జానకమ్మ, W/o. లేటు కె.దివ్య అప్పారావు, 2. శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, W/o. లేటు కె.దివ్య అప్పారావు రామకృష్ణ, 3. కోరుకొండ లలిత్ సాయి అప్పారావు, S/o. లేటు కె.దివ్య అప్పారావురామకృష్ణ, 4. కోరుకొండ కార్తీక్, S/o. లేటు కె.దివ్య అప్పారావు రామకృష్ణ.

3, 4 ప్రతివాదులు మైనర్లు అయినందున వారి తరపున వారి తల్లి మరియు నేచ్యురల్ గార్డియన్ అయిన 2వ రెస్పాండెంట్ శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, R/o. ఫ్లాట్‌నెం. 401, 4వ ఫ్లోర్, శివకేశవ రెసిడెన్సీ, పోలీసు క్వార్టర్స్ వద్ద, అగ్రహారం, ఏలూరు అనువారలకు నోటీసులు అమలు కొరకు **ది. 24-9-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి అక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు పిటీషను సంగతులు తీర్మానించెదరు.

కె.కృష్ణమోహన్
ఏలూరు అడ్వకేట్, ఏలూరు
ది.04-9-2024 సెల్: 9848483757

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు వారి కోర్టులో
ఓ.యస్. నెం. 60/2024

బిట్వీన్:
కొండపావులూరి వెంకట శేషచలపతిరావు -వాది
మరియు
శ్రీమతి కోరుకొండ జానకమ్మ, వగైరా -ప్రతివాదులు

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన 1. కోరుకొండ జానకమ్మ, W/o. లేటు కె.దివ్య అప్పారావు, 2. శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, W/o. లేటు కె.దివ్య అప్పారావు రామకృష్ణ, 3. కోరుకొండ లలిత్ సాయి అప్పారావు, S/o. లేటు కె.దివ్య అప్పారావురామకృష్ణ, 4. కోరుకొండ కార్తీక్, S/o. లేటు కె.దివ్య అప్పారావు రామకృష్ణ.

3, 4 ప్రతివాదులు మైనర్లు అయినందున వారి తరపున వారి తల్లి మరియు నేచ్యురల్ గార్డియన్ అయిన 2వ ప్రతివాది శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, R/o. ఫ్లాట్ నెం. 401, 4వ ఫ్లోర్, శివకేశవ రెసిడెన్సీ, పోలీసు క్వార్టర్స్ వద్ద, అగ్రహారం, ఏలూరుఅను వారలకు దావా సమన్లు అమలు కొరకు **ది. 24-9-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి అక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు దావా సంగతులు తీర్మానించెదరు.

కె.కృష్ణమోహన్
ఏలూరు అడ్వకేట్, ఏలూరు
ది.04-9-2024 సెల్: 9848483757

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు వారి కోర్టులో
I.A. No. 326/2024 in O.S. No. 60/2024

బిట్వీన్:
కొండపావులూరి వెంకట శేషచలపతిరావు -పిటీషనర్/ వాది
మరియు
శ్రీమతి కోరుకొండ జానకమ్మ, వగైరా -రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

2వ రెస్పాండెంట్: శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, W/o. లేటు కె.దివ్య అప్పారావురామకృష్ణ, R/o. ఫ్లాట్ నెం. 401, 4వ ఫ్లోర్, శివకేశవ రెసిడెన్సీ, పోలీసు క్వార్టర్స్ వద్ద, అగ్రహారం, ఏలూరు.

పై నెంబరు పిటీషనులో 3వ రెస్పాండెంటు కోరుకొండ లలిత్ సాయి అప్పారావు మరియు 4వ రెస్పాండెంటు కోరుకొండ కార్తీక్ మైనరులు అయినందున వారి తల్లి మరియు నేచ్యురల్ గార్డియన్ అయిన 2వ రెస్పాండెంటు కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీని వారికి గార్డియన్‌గా అపాయింట్ చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటిషన్‌లో కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ పబ్లికేషన్ ద్వారా 2వ రెస్పాండెంటుకి నోటీసు అమలు నిమిత్తం **ది. 24-9-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఏమైనా అక్షేపణలు ఉన్నచో తెలియచేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు పిటీషను సంగతులు తీర్మానించెదరు.

కె.కృష్ణమోహన్
ఏలూరు అడ్వకేట్, ఏలూరు
ది.04-9-2024 సెల్: 9848483757

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 80/2018 in O.S. 212/2011

Between:
DHRs: లోకం రాధాకృష్ణ (died) వగైరా
JDRs: దూసనపూడి కొండలనాయుడు, వగైరా

షెడ్యూలు

పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు సబు రిజిస్ట్రారులో చేరిన శేరేపాలెం గ్రామపంచాయతి శేరేపాలెం గ్రామం ఆర్.ఎస్. నెం. 261/7లో య. 0.74 సెంట్లులో య. 0-51 ట్లులో య. 0-29 ట్లు తోడజప్పు తరువాత JDRs క్రొత్తగా నిర్మించిన డోర్ నెం. 1-23 మెయిన్ గల దాబా యింటితో సహా హద్దులు.

తూర్పు: రోడ్డు. **దక్షిణం:** పడతులు ఆదియ్య గారి భూమి ప్రస్తుతం యినుకొండ శ్రీనివాస్ గారి భూమి. **పడమర:** దూసనపూడి సుబ్బయ్య గారి భూమి. **ఉత్తరం:** పంట బోది అవతల రోడ్డు.

యీ హద్దుల మధ్య య. 0-29 ట్లు భూమి యందులో క్రొత్తగా నిర్మించిన డోర్ నెం. 1-23 నెంబరు గల దాబా యిల్లు యావత్తు గృహోపకరణములు సహా.

పై షెడ్యూలు దాఖలా ఆస్తిని DHRs యొక్క బాకీ వసూలు నిమిత్తం పై కోర్టు వారు **ది. 23-9-2024 సం॥ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥కు** వేలములో కోర్టులో విక్రయించుదురు. కాబట్టి సదరు వేలంలో పురప్రజలు పాల్గొని సదరు ఆస్తిని వేలములో పాడుకొనుటకు కోర్టు వారు యీ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయుచున్నారు. యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

డి. హెచ్. ఆర్. వాల్యూ: రూ. 2,00,000/-
అమీనా వాల్యూ: రూ. 5,10,000/-

శ్రీ గునిశెట్టి శ్రీనివాసరావు
నరసాపురం DHR తరపు అడ్వకేటు
5-9-2024 నరసాపురం, సెల్: 95531 26234